بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 06.01.2023 (Telugu)**

# వఖ్ఫె జదీద్ 65వ సంవత్సరంలో అహ్మదియ్యహ్ సంస్థ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా అందించిన ధన త్యాగముల విశ్వాసభరిత ప్రస్తావన, 66వ వార్షిక ఆరంభ ప్రకటన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.01. 2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆలె ఇమ్రాన్ 93వ సూక్తిని పఠించి దాని అనువాదము వినిపించిన తర్వాత ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సూక్తిని వివరిస్తు ఇట్లనిరి. మీకు ఇష్టమైన ధనము, వస్తువులను మీరు దైవ మార్గములో ఖర్చు చేయనంత వరకు మోక్షమును అందించు నిజమైన పుణ్యమును మీరు పొందనే పొంద లేరు. అల్లాహ్ తఆలా ధన త్యాగమునకు ఎంతో ప్రాధాన్యతనిచ్చెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు ఉద్దేశముతో మీకు ఇష్టమైన వస్తువును ప్రజల మేలు కొరకు చేయబడిన పుణ్యము మాత్రమే నిజమైన పుణ్యముగా పరిగణించబడును. అనంతరం ఇదే మోక్షమునకు కారణమగును.

అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు ఒకరు తమ ప్రియమైన ధనమును అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినప్పుడే అది ఆమోదించబడును. ఇదే నిజమైన పుణ్యమనబడును. స్వచ్ఛమైన నిష్టాపరత, విశ్వాసమును పొందుటకు అల్లాహ్ తఆలా ఇట్లనెను. لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మమార్గమున వినియోగించనంత వరకు పరిపూర్ణముగా ధార్మికులు గాలేరు. ఎందుకనగా దేవుని సృష్టితో సానుభూతి, సత్ప్రవర్తన కొరకు అధికంగా ధన వినియోగము అవసరముండును. ప్రజల, మానవుల సేవ విశ్వాసపు రెండవ భాగము. ఇది లేనిదే విశ్వాసము సంపూర్ణము, దృఢము కాదు. ఒక వ్యక్తి త్యాగము చేయనిదే ఇతరులకు ఎలా లాభము కలుగును. ఈ సూక్తిలో ఇదే త్యాగము, బోధన, మార్గదర్శనము ఇవ్వబడెను. ధనమును దైవ మార్గములో వినియోగించుట కూడ మానవుని సత్కారము, నిష్టాపరతకు ఒక ప్రామాణికం, గుర్తు అగును.

హజ్రత్ అబూబక్ర్ (రజి) జీవితములో దైవము కొరకు త్యాగపు ప్రామాణికం, గుర్తు ఎలా వుండెననగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అవసరమును తెలుపగా వారు (రజి) తమ ఇంట్లో వున్న మొత్తం సామాగ్రిని తీసుకొని హాజరైరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో కూడ వారి (అ) లక్ష్యమును నెరవేర్చుటకు అనగా లిటరేచర్ ప్రచురణ, ఇస్లాం సందేశమందించుటకు మహా గొప్ప ఉదాహరణను హజ్రత్ హకీమ్ మౌలానా నూరుద్దీన్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి)

నెలకొల్పిరి. వారు (రజి) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఇట్లు వ్రాసిరి. నేను మీ మార్గములో త్యాగమగుదును. నా వద్ద నున్నదంతయు మీదే నాది కాదు. ఓ గౌరవనీయులైన నా నాయకులు, యజమాని నేను హృదయపూర్వకంగా వ్రాయునదేమనగా నా మొత్తం ధనము, ఆస్తి ధర్మ ప్రచారము కొరకు ఖర్చు చేయబడినచో నా లక్ష్యము నెరవేరును.

ఇలాగే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనేక అనచరులుండిరి. వారు తమ తమ స్థోమత ప్రకారము ఎంతటి త్యాగములు సమర్పించినారనగా ఆయా త్యాగములను చూసి నేను ఆశ్చర్యానికి గురవుతున్నానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. త్యాగముల ఈ కోరిక జమాఅత్ సభ్యులకు ఎంతగా అబ్బినదనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వాత కొనసాగుతున్న ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థలో కూడ అల్లాహ్ తఆలా ప్రతి కాలములో తమ తమ అవసరాలను విస్మరిస్తు అహమహమికతో త్యాగములను సమరప్పించు ఈ త్యాగధనులను ప్రసాదిస్తున్నాడు. అల్లాహ్ తఆలా కృపానుసారము జమాఅత్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొంటున్నారు. త్యాగము సమర్పించు సభ్యులు ప్రాపంచికపరంగా ప్రగతి చెందడంతో పాటు విశ్వాసములో అభివృద్ధి చెందుతున్నారు.

ప్రపంచములోని విభిన్న దేశముల నివాసులైన జమాఅత్ సభ్యుల ధన త్యాగపు విశ్వాసభరిత సంఘటనలను ప్రవేశపెట్టిన తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. లైబేరియాలోని ఒక ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి. వఖ్ఫె జదీద్ చందా వసూలు చేయుటకు క్రొత్త అహ్మదీయులలోని ఒక నవయువకుని ఇంటికి వెళ్లగా అతని తల్లి ఇంట్లో డబ్బులు లేవని పశ్చాత్తాపము వ్యక్తపరచిరి. కావున మేము తిరిగి వచ్చేసితిమి. కొద్ది సమయం గడవక ముందే ఆ నవయువకుడు పరుగెత్తుకుంటూ వచ్చి తమ పాఠశాల రుసుము (ఫీసు) 250/- లైబేరియన్ దాలర్లు చందాలో చెల్లిస్తు ఇట్లనెను. మా గృహము చందా శుభమును కోల్పో కూడదు. కొంత కాలము తర్వాత ఆ నవయువకుడు ఇట్లు తెలిపెను. నా ఒక బంధువు నా పాఠశాల అవసరాల కొరకు 2500/- లైబేరియన్ డాలర్లు నాకు పంపించారు. తద్వారా నేను పాఠశాల రుసుము చెల్లించడంతో పాటు నా ఇతర అవసరాలను కూడ తీర్చుకున్నాను. నా త్యాగము కంటే పది రెట్లు ఎక్కువ చేసి అల్లాహ్ తఆలా నాకు ప్రసాదించెను. ఈ విధంగా అల్లాహ్ తఆలా ప్రజలలో విశ్వాసము, నమ్మకమును కలిగిస్తున్నాడు.

ఇండియా నుండి ఇన్స్పెక్టర్ వఖ్ఫె జదీద్ ఇట్లు తెలిపిరి. తమిళనాడు రాష్ట్రములోని మేళపాలయమ్ జమాఅత్‌లోని ఒక వినమ్రులైన సభ్యులు 2014వ సం॥లోనే బైఅత్ చేసిరి. వారిట్లు తెలిపిరి. నేను బైఅత్ చేసినప్పుడు నా వఖ్ఫె జదీద్ చందా నాలుగు వేలు వ్రాయించి చెల్లించితిని. ఎందుకనగా అప్పుడు నాకు అంత స్థోమత మాత్రమే వుండెను. అనంతరం ప్రతి సంవత్సరం నేను నా శక్తిమేర పెంచుతూ పోయాను. దీని వలన అల్లాహ్ తఆలా నాకు వ్యాపారములో కూడ ప్రత్యేక ప్రగతి అందిస్తున్నాడు. కొంత కాలము తర్వాత నా కుటుంబములోని ఇతర సభ్యులు కూడ బైఅత్ చేసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము నా వఖ్ఫె జదీద్ చందా ఇప్పుడు ఐదు లక్షల వరకు చేరుకున్నది. లాక్‌డౌన్ జరిగినను నా చందాల శుభము వలన వ్యాపారములో నాకెలాంటి నష్టము వాటిల్లక ఇంకా పెరుగుతు పోయినది. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు వ్యాపారము ఇండియా సరిహద్దులను దాటి థాయ్‌ల్యాండ్

వరకు కూడ వ్యాపించినది. అల్లాహ్ తఆలా శుభములు ఇట్లుంటాయి. ఇదేదో జూదము లాంటి వ్యాపారము కాదు. డబ్బులు వెచ్చించి కష్టపడ్డారు, దైవ మార్గములో ఖర్చు చేశారు, కనుక అల్లాహ్ తఆలా అనేక రెట్లు పెంచి ఇచ్చినాడు.

ఇంకా ఇండియాలోని మరొక సంఘటన ఇట్లు గలదు. కేరళ రాష్ట్రములోని మలాపురం ముబల్లిఘ్ ఇంచార్జి ఇట్లు వ్రాసిరి. నాజిమ్ మాల్ గారు, ఇన్స్‌పెక్టర్ వక్ఫ్ జదీద్ గారు ఆర్థిక సంవత్సర ముగింపు దృష్ట్యా పర్యటనలో వచ్చిరి. ఇంతలోనే మీరు నా కంపెనీకి రండి! నేను నా కంపెనీలోనే ఒక క్రొత్త శాఖ ను ఏర్పాటు చేశాను. అక్కడ మీరు దుఆ చేయించగలరని అక్కడి ఒక వినమ్రులైన అహ్మదీ వ్యాపారస్తులు రహ్మాన్ గారి ఫోన్ నాకు వచ్చెను. మేము అక్కడికి చేరుకున్నప్పుడు వారు మేము అడగకముందే పది లక్షల రూ॥ల చెక్కు అందిస్తు ఇట్లు తెలిపిరి. నేను ఈ నగదును నా ఒక ఆస్తిని రిజిస్ట్రి చేయించుకొనుటకు దాచి పెట్టితిని. కాని మీరు వచ్చినందున నేను వక్ఫ్ జదీద్‌లో ఈ నగదును చెల్లించాను. రిజిస్ట్రి తేదీని వాయిదా వేయించాను. కొన్ని రోజుల తర్వాత వారే ఇట్లు తెలిపిరి. ఒక భారీ నగదు నేను ప్రత్యేక శ్రమ పడకుండానే నాకు అందినది. అది నా అవసరాల కంటే చాలా ఎక్కువే వుండెను.

ఇండోనేషియా అమీర్ గారిట్లు వ్రాసిరి. ఒక చిన్న జమాఅత్ నివాసులు అబ్దుర్రహీమ్ గారిట్లు తెలిపినారు. నేను ప్రతి సంవత్సరం వక్ఫ్ జదీద్ చందా చెల్లిస్తాను. 2019, 2020వ సంవత్సరములు నాకు చాలా కఠినంగా వుండెను. క్రొత్త వ్యాపారము వలన ఉద్యోగమును విడిచిపెట్టితిని. అటు వ్యాపారము కొనసాగలేదు, ఇటు చేతిలో వున్న సంపాదన ముగిసిపోయెను. వక్ఫ్ జదీద్ వాగ్దానము చెల్లించే పరిస్థితి లేకపోయెను. ప్రతి రోజు తహజ్జుద్‌లో దుఆ చేస్తూ మసీహ్ ఖలీఫాకు ఉత్తరము వ్రాసేవాడిని. ఏదో ఒక విధంగా నా వాగ్దానము ప్రకారము చందా చెల్లించాను. కొన్ని రోజుల తర్వాత నేను ఏడు సంవత్సరముల క్రితం రాజీనామా చేసిన వద్ద నుండే నాకు మరల ఉద్యోగములో చేరాలని పిలుపు అందెను. అల్లాహ్ తఆలా కృపానుసారము 51 సంవత్సరముల వయసులో నిలకడతో కూడిన ఒక ఆదాయమునందించు పరిస్థితి ఏర్పడెను.

హుజూరె అన్వర్ సెనిగాల్, సియెర్రా లియోన్, గేంబియా, కాంగోకన్షాసా, మెసిడోనియాలోని జమాఅత్ సభ్యుల కొన్ని విశ్వాసభరిత సంఘటనలను ప్రవేశపెట్టిన తర్వాత ఇట్లనిరి. ఈ త్యాగములు సమర్పించిన వారందరి ప్రమాణములను అల్లాహ్ తఆలా పెంచుగాక! మంచి స్థితిలో వున్నను త్యాగములో ఉన్నత ప్రమాణాలకు చేరని వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశమును గ్రహింతురు గాక! వారు (అ) ఇట్లు ఉపదేశించిరి. అల్లాహ్ తఆలాకు మీ సేవల అవసరం ఏమాత్రం లేదు. మీకు సేవ చేయుటకు అనుగ్రహించుట అల్లాహ్ తఆలా మీపై చేసిన మేలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ మాటను అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా జమాఅత్ ధనికులను అనుగ్రహించుగాక!

2023వ సంవత్సరంతో వక్ఫ్ జదీద్ 66వ సంవత్సరం ప్రారంభమైనట్లు ప్రకటిస్తు ఇట్లనిరి. చందా వక్ఫ్ జదీద్‌లో గడిచిన సంవత్సరంలో జమాఅత్ సభ్యులు ఒక కోటి 22 లక్షల 15 వేల పౌండ్లు త్యాగము చేసిరి. ఈ చందా ప్రపంచ ఆర్థిక స్థితులు మంచిగా లేకున్నను గత సంవత్సరం కంటే 9

లక్షల 28 వేల పౌండ్లు అధికం. అల్‌హందులిల్లాహ్.

అనంతరం హుజూరె అన్వర్ వసూలు పరంగా ప్రపంచంలోని విభిన్న జమాఅత్‌ల స్థానములను ఇట్లు ప్రకటించిరి. ప్రథమ పది దేశములు: ఇంగ్లాండ్, కెనడా, జర్మనీ, అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక దేశము, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్‌లోని మరొక దేశము, బెల్జియం.

తలసరి చెల్లింపుల పరంగా ప్రథమ దేశముల స్థానములు ఇట్లు గలవు. అమెరికా, స్విట్జర్ల్యాండ్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా.

ఆఫ్రికాలో మొత్తమ్మీద వసూలు పరంగా ప్రథమ పది దేశములు ఇట్లు గలవు. ఘానా, మారీషస్, నైజేరియా, బుర్కీనాఫాసు, తన్జానియా, లైబేరియా, గేంబియా, యుగాండా, బేనిన్, సియెర్రాలియోన్.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంవత్సరం చందాదాలరుల సంఖ్య 61 వేలు అధికమయ్యెను. ఇలా మొత్తం చందాదారుల సంఖ్య 15 లక్షలకు చేరుకున్నది.

హుజూరె అన్వర్ ఇంగ్లాండ్, కెనడా, జర్మనీ, అమెరికా, పాకిస్తాన్, భారత్, ఆస్ట్రేలియా దేశములలోని జమాఅత్‌ల స్థానములను కూడ ప్రకటించిరి. ఈ వివరముల ఆధారంగా భారత్‌లోని ప్రథమ పది రాష్ట్రములు ఇట్లు గలవు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, జమ్ము కశ్మీర్, తెలంగాణ, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ.

ప్రథమ పది జమాఅత్‌లు ఇట్లు గలవు. కోయంబత్తూర్, హైద్రాబాద్, ఖాదియాన్, కరుళాయి, పత్తపిరియమ్, బంగళూరు, మేళపాలయమ్, కోల్కత్త, కాలికట్, కేరంగ్.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ చందాదారులందరి కుటుంబములు, ధనములలో అల్లాహ్ తఆలా అనంత శుభములు కలిగించుగాక! (ఆమీన్)

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*